## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 263 | కర్నూలు | మంగళవారం, 6 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన

- బడుగు,బలహీరవర్గాల అభ్యున్నతికి కృషి
- సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలకు లబ్ధి
- పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది
- విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు
- అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు
- నాడునేడుతో ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం



**అమరావతి,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**


జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ధి పొందాయన్నారు. పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసన మండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు - నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. జగనన్న విద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశ పెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుందని గవర్నర్ తెలిపారు.రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు - నేడు ద్వారా..

(మిగతా 2వ పేజీలో..)

# మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

- పలు రాష్ట్రాల్లో మళ్లీ విజయంపై వ్యూహాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీగా బిజెపి భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. అంతేగాకుండా మోడీ ఛరిష్మాకు కూడా పరీక్ష అవుతుంది. భవిష్యత్ రాజకీయ మార్పులకు కారణభూతం కానుంది. అందుకే ఈ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఇప్పటికన్నా ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ఆ పార్టీకి అత్యవసరం. ముఖ్యంగా దే శంలోకెల్లా జనాభాలో, నియోజకవర్గాలలో పెద్ద రా ష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ ఫలితాలు నిర్ణయాత్మకం కానున్నాయి. ఎటువంటి ప్రతికూల ఫలితాలు వెలువడినా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాదరణ తగ్గిపోతు ందనే సంకేతం వెలువడటం ఖాయం. 24 లోక్‌సభ ఎన్నికలపై అధికార, విపక్షాలు పట్టుదలగా పోరాడే అవకాశం ఉంది. మోడీ పాలనపై ఈ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశం ఉంది. రాష్ట్రాల్లో బిజెపిలో

(మిగతా 2వ పేజీలో..)

# 8 వరకు ఎపి అసెంబ్లీ సమావేశాలు

- 7న అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- బిఎసిని కూడా బహిష్కరించిన టిడిపి

**అమరావతి,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

ఈనెల 8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం నేతృత్వంలో బీఏసీ సమావేశమైంది. నాలుగు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. బుధవారం ఫిబ్రవరి 7న అసెంబ్లీలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెడతారు. శాసనమండలిలో గతేడాది మాదిరిగానే ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. బీఏసీ సమావేశం అనంతరం స్పీకర్‌తో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు.కాగా.. బీఏసీ సమావేశాన్ని టీడీపీ బాయ్‌కాట్ చేసింది. అసెంబ్లీ బీఏసీ సమావేశాన్ని బహిష్కరించాలని టీడీఎల్పీలో నిర్ణయం తీసుకున్నారు. అయితే టీడీపీ సభ్యులు లేకుండా బీఏసీ సమావేశం జరిగింది.

# ఉద్యోగుల సమస్యలపై లోపించిన చిత్తశుద్ధి

- అన్ని వర్గాల ఉద్యోగులతోనూ జగన్ కయ్యం

**అమరావతి,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

మొన్నటి వరకు అమరావతి రైతుల సమస్యలు..వారి ఆందోళ నలు.. తరవాత అంతకుమించి అన్న రీతిలో ఇప్పుడు ఉద్యోగుల ఆందోళనలు ఎపిని కుదిపేస్తున్నాయి. దీనికంతటికీ టిడిపి కారణమని వైసిపి తప్పించుకోవడం అలవాటు చేసుకుంది. టిడిపి రెచ్చగొడితేనే ఆందోళన చేస్తున్నారని అమరావతి రైతులను నిందించారు. ఇప్పుడు ఉద్యోగుల విషయం లోనూ అదే చేస్తున్నారు. అలాగని వారు ఊరుకోవడం లేదు. ఆందోళన చేసి..బలప్రదర్శనచేసి ఏం చేస్తారని ఎదురుదాడి చేస్తున్నారు. వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారిని ఉద్యోగులు వేధించడం పరిపాటే. ఈ కారణంగా వారిపై ప్రజల్లో సదభిప్రాయం ఉండదు. అంతమాత్రాన వారికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టవచ్చు అనుకుంటే పొరపాటే కాగలదు. వారు కూడా ప్రజల్లో భాగమే అని అంటూనే వారి సమస్యలపై సమగ్రచర్చకు అవకాశం ఇవ్వండ లేదు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఆ తర్వాత తగిన మూల్యం చెల్లించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. చంద్రబాబు, ఉద్యోగులను మంచి చేసుకోవడం కోసం అవస రానికి మించి




మెతకవైఖరి ప్రదర్శించారు. అయినా 2019 ఎన్నికల్లో ఉద్యోగుల్లో అత్యధికులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశా రు. అయి తే ఇం దుకు జగగన్ పూర్తి భిన్నం ఆయన కటువుగా ఉండడ దానికి, ఫ్యూడలి స్టుగా ఉండడా నికి ఇష్టపడ తారు. ధిక్కార స్వరా న్ని జగన్ సహించ౯రు. అందుకే ఉద్యోగుల విషయం లో కొంత కఠినంగా ఉండాల్సిందేనని జగన్‌రెడ్డి భావిస్తున్నట్టు ఉన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ వర్గాలను భయపెట్టి పాలించడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి ఉద్యోగుల విషయ ంలో కూడా అదే ఆలోచన చేస్తున్నట్టున్నారు. మంత్రు లు, సలహా దారులు కూడా కొంచెం బెదిరింపు ధోరణినే అవ లం బిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉద్యోగులు మొండిగా వ్యవహరించడం ఏమిటని ప్రభుత్వం మండి పడుతోంది. అంగన్‌వాడీలు సహా ఎవరు సమ్మె చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉద్యోగులు కూడా తెగేదాకా లాగకు ండా సంయమనం పాటించడం మేలు.

# తగ్గుముఖం పట్టిన చలి

- క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తగ్గుముఖం పట్టింది. నెల రోజులుగా వణికిస్తున్న చలి మరో నాలుగు రోజుల్లో పూర్తిగా తగ్గిపోనున్నది. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి పోవడంతో..రాత్రివేళ చలి తీవ్రత తగ్గుతూ వస్తున్నది. మరో నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వారంలోగా ఎండలు పెరిగి చలి చాలావరకు తగ్గే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో చలితీవ్రత తగ్గుముఖం పట్టినా.. ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉన్నా పొగమంచు ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మినహా రాష్ట్రమంతటా సగటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల వరకు పెరిగాయి. రెండు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత బాగా పెరిగినా రాత్రి మాత్రం ఇంకా చలి తీవ్రత కొనసాగుతున్నది.

# గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించిన టిడిపి

- ప్రసంగం అంతా తప్పులతడక అంటూ అరోపణలు
- అబద్ధాలు వినలేక బయటకు వచ్చామని వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

ఎపిలో గవర్నర్ ప్రసంగాన్ని విపక్ష టిడిపి బహిష్కరించి ంది. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగానే టీడీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అబద్దాలు వినలేకపోతున్నా మంటూ టీడీపీ సభ్యులు సమావేశాల నుంచి బయటకు వచ్చేశారు. ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలుపుతూనే ఉన్నారు. ముందుగా జగనన్న విద్యా దీవెన క్రింద పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇచ్చామని గవర్నర్ చెప్పగా.. పూర్తి రీయింబర్స్‌మెంట్ అంతా అబద్ధమంటూ తెలుగుదేశం సభ్యులు నిరసన తెలిపారు. ఏపీ అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యా యి. సభ మొదలవగానే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. పసుపు కండువా లు వేసుకుని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చా రు. బయటకు వచ్చిన అనంతరం టీడీపీ సభ్యులు మీడియా తో మాట్లాడారు. ముందుగా తెలుగుదేశం శాసనసభ పక్ష ఉప౯నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసం గం తప్పుల తడకగా ఉందని అందుకే సభను బాహిష్కరించి బయటకు వచ్చామన్నారు. గోబెల్స్ ప్రచారంతో 36 పేజీల ప్రసంగాన్ని మసిపూసి మారేడుకాయ చేశారని.. ప్రభుత్వ అబద్దాలు చదవటానికి గవర్నర్ కూడా చాలా ఇబ్బందులు ప డ్డారన్నారు. ఐదేళ్ల ప్రభుత్వ వైఫల్యాలకు గవర్నర్ ప్రసంగం అద్దం పడుతోందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తెలుగుదేశం శాసనసభ పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. జగన్ పాదయాత్రలో చెప్పిన అబద్దాలు లాంటివే అసెంబ్లీలో గవర్నర్ చేతా పలికించారన్నారు. అబద్దాలను కూడా నిస్సిగ్గుగా చెప్పటం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజల్ని మోసగించటానికి గవర్నర్‌ను కూడా వాడుకోవడం దుర్మార్గమన్నారు. నచ్చిన సమయానికి అసెంబ్లీ నడుపాతం అన్నట్లు 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఏసీని కూడా బాహీష్కరించామని

(మిగతా 2వ పేజీలో..)




## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,
అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :
రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

# రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యధారాజా ..తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ధి లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యమో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్ధపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతు న్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేడ్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

## గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించిన టిడిపి

(మొదటి పేజీ తరువాయి

రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యాన్ని నవ్వులపాలు చేసేలా గవర్నర్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి తయారు చేయించారని విమర్శించారు. నాడు - నేడు పులివెందులలో అమలైనట్లు ముఖ్యమంత్రి చూపించగలరా? అని సవాల్ చేస్తున్నానన్నారు. కరవు మండలాల ప్రకటన అవమానంగా భావించి సొంత ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేశారన్నారు. గవర్నర్‌తో ముఖ్యమంత్రి భయంకరమైన అబద్ధాలు చెప్పించారని ఆయన మండిపడ్డారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన





(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటివరకూ 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే సేవలందించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని.. 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని అన్నారు. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని గవర్నర్ తెలిపారు. 'వైఎస్సార్ ఆసరా ద్వారా 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు అందించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ది కలుగుతోంది. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 66.43 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం.' అని చెప్పారు. అలాగే, పోలవరం ప్రాజెక్టు పుర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. ఇప్పటివరకూ 74.01 శాతం పనులు పూర్తైనట్లు చెప్పారు. అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పూర్తి చేశామని పేర్కొన్నారు. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఐటీ, విమానయాన, పర్యాటక రంగంలో వృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. మరో 30 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. 'ఐటీ రంగాన్ని ప్రోత్సహించేలా ఐటీ పాలసీ ప్రవేశపెట్టాం. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.' అని వివరించారు. విజయవాడలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని.. ఇది అభినందనీయమని గవర్నర్ అన్నారు. 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ఏర్పాటుపై సీఎం జగన్, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని అన్నారు. చివరగా.. బాపూజీ మాటలతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి

అంతర్గతంగా కుమ్ములాటలు తీవ్ర స్థాయి లో ఉన్నాయి. వాటి ఫలితంగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా జాతీయ స్థాయిలో బిజెపి కి ఇక దెబ్బపడనుంది. ఇండియా కూటమిలో లుక లుకలతో మరింతగా కాంగ్రెస్ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు కీలకం కావడంతోనే గత ఆరు నెలలుగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వ్యూహంతోనే ఆయా రాష్ట్రాల్లో వివిధ అభివృద్ధి ప్రాజె క్ట్‌ల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. రాజకీయంగా ఈ ఎన్నికలు మరో రెండు అంశాలపై ప్రభావితం చేయనున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా బిజెపికి ప్రజాకర్షణ గల బలమై న నాయకులు మరే రాష్ట్రంలో లేరు. సొంత బలంపై తమ అభ్యర్థులను గెలిపించుకోవడం బిజెపికి చాలా కీలకం కానున్నది. అప్పట్లో మిత్రపక్షంగా ఉన్న శివ సేన ఇప్పుడు ప్రత్యర్థి శిబిరంలో ఉంది. చీలిపోయిం ది కూడా. దీంతో మహారాష్ట్రలో అధికారంలో ఉన్నా. ..అక్కడ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది చర్చ గా ఉంది. మరో పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో మి త్రపక్షం అన్నాడిఎంకె అధికారాన్ని కోల్పోయి, డిఎం కె మంచి ఆధిక్యతతో ఉంది. చివరకు కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తూ వస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహితం ఇప్పుడు స్వతంత్ర వైఖరి అవలంబించించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోవాలో మనోహర్ పారికర్ మరణం తర్వాత బిజెపికి బలమైన నాయక త్వం లేకుండా పోయింది. పంజాబ్‌లో ఎప్పుడూ బిజెపి బలమైన రాజకీయ పక్షం కాదు. సుదీర్ఘ కాలం అకాలీదళ్‌తో పొత్తు ఉండడంతో పట్టణ ప్రాంతాల లో కొన్ని సీట్లు గెల్చుకొంటూ వస్తున్నది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ లలో కాంగ్రెస్ ఏమాత్రం కోలుకున్నా జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక కూటమికి నాయకత్వం వహించే అవకాశం కలిగిస్తుంది. తద్వారా బిజెపికి పెద్ద సవాల్ విసరగల సామర్థ్యాన్ని ఆ పార్టీ పెంచుకొనే అవకాశం ఉంది.

## వృద్దులకు అల్పాహారం పంపిణీ చేసిన ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు



**నిజామాబాద్, ఫిబ్రవరి 5(శ్రీచక్ర):**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ పట్టణంలో సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. జి. హన్మ గౌడ్ గారు వృద్ధులకు అల్పాహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక, న్యాయ సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు వృద్దులకు అల్పాహారం పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిటీ వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ రామా గౌడ్, పడాల భూపతి, వేణు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడి ప్రసంగాలతో లాభం లేదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయమే అయినా రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉంటుంది. నిజానికి ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రాష్ట్రపతి చదువుతారు. అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ ప్రసంగాలు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తయారుచేసిన ప్రసంగ పాఠాలను చదువు తారు. అయితే రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ సందర్భంగా ఏదైనా అభ్యంతరాలు చెప్పిన సందర్భం బహు అరుదు. ఆత్మవిమర్శ చేసుకుని ప్రసంగాన్ని రూపొందించి ఉంటే ఇలా జరిగేది కాదు. అనేకానేక సమస్యల ను ప్రస్తావిస్తూ..పరిష్కరించిన వాటి గురించి ప్రసంగంలో ప్రస్తావించి ఉంటే హుందాగా ఉండేది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే. కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థయి ర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఇందులో చోటుచేసుకుని ఉండాల్సింది.

# యోగ విభాగంలో నోబెల్ వరల్డ్ రికార్డ్ సాధించిన సంధ్యారాణి

**గూడూరు, ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి యోగ విభాగంలో నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించినట్లు వసంత యోగ అకాడమీ నిర్వాహకురాలు వసంతలక్ష్మి మీడియాకు తెలిపారు . తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన వసంత యోగ అకాడమీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ నెలలో ఆన్లైన్లో నిర్వహించిన యోగా పోటీలలో గూడూరు పట్టణానికి చెందిన సంధ్యారాణి సూర్య నమస్కారాలు విభాగంలో నోబెల్ రికార్డు రికార్డు స్థాపించారని తెలిపారు . సంధ్యారాణి సూర్య నమస్కారాలు నాన్ స్టాప్ గా 108 సార్లు అతి తక్కువ సమయంలో చేయడంతో ఆమె నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించినట్లు న్యూఢిల్లీకి చెందిన ఆ సంస్థ నిర్వాహకులు ప్రకటించారని తెలిపారు యోగ మన భారతదేశ సంపద అని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన సంధ్యారాణి మీడియాకు తెలిపారు . ఆన్లైన్లో నిర్వహించిన యోగా పోటీలలో నోబెల్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన సంధ్యారాణి ఆదివారం గూడూరు పట్టణంలోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగ అలవాటు చేసుకోవాలని అభిలాషించారు . యోగా సాధన ద్వారా మానసిక ప్రశాంతత పొందడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామని పేర్కొన్నారు.

## వేములవాడలో పెరిగిన రద్దీ

- సోమవారం కావడంతో భక్తుల రాక

**వేములవాడ,ఫిబ్రవరి5(శ్రీచక్ర):**

వేములవాడ రాజన్న ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేసి.. లఘు దర్శనానికి అనుమతిచ్చారు. స్వామివారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. ఆదివారమే వేములవాడ చేరుకున్న భక్తులు సోమవారం ఉదయాన్నే ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానం ఆచరించి ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామివార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా మేడారం జాతర దగ్గర పడడంతో భక్తుల రద్దీ పెరిగి ంది. గుడి చెరువు మైదానం భక్తుల వాహనాలతో నిండిపో యింది. మేడారం వెళ్లే ముందు భక్తులు ఇక్కడికి రావడం ఆనవాయితీ కావడంతో రద్దీ పెరిగింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# కర్నూలు రేంజ్ నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. విజయరావు





- ప్రజలకు ఏల్లప్పుడూ అందుబాటులో ఉంటాము
- శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటాం
- బాధ్యతలు స్వీకరించిన నూతన డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన... ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు




**కర్నూలు, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) :**

కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ నూతన డిఐజి గా సిహెచ్. విజయరావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి గా రావడం మంచి అవకాశంగా భావిస్తున్నాను. శాంతిభద్రతల పరిరక్షణ నిర్వహణకు కర్నూలు రేంజ్ పరిధిలోని 4 (కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య) జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఒక టీమ్ వర్క్ గా పని చేస్తాము. ప్రశాంత వాతావరణం కు అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. ప్రజలకు ఏల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటాము. కర్నూల్ రేంజ్ పరిధిలో ఉన్న పోలీసు అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పని చేస్తాము. పోలీసు యంత్రాంగానికి మిడియా సహకారం అందించాలన్నారు. 2010 ఐపియస్ బ్యాచ్ కు చెందిన వారు. స్వగ్రామం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా. పనిచేసిన ప్రాంతాలు. 2010 లో అప్పా హైదరాబాద్. 2012 లో వరంగల్, కమిషనర్ ఆఫ్ పోలీసు సైబరాబాద్, నల్గొండ. 2013 లో అనంతపురం, అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్. 2014 లో ఎఎస్పీ రంపచోడవరం. 2015 లో ఎఎస్పీ సిఐడి హైదరాబాద్. 2016 లో కమాండెంట్ గా విజయనగరం 5 వ బెటాలియన్ లో పని చేశారు. ఎస్పీ గా 2017లో గుంటూరు అర్బన్, 2019లో డిప్యూటి కమిషనర్ ఆఫ్ విజయవాడ, గుంటూరు , 2020 లో రైల్వే విజయవాడ, 2021లో నెల్లూరు, 2023లో కమాండెంట్ గా కాకినాడ 3 వ బెటాలియన్ లో పని చేశారు. కాకినాడ 3 వ బెటాలియన్ లో పని చేస్తూ ఇటీవల డిఐజిగా పదోన్నతి పొందారు. 2024 లో బదిలీ పై కర్నూలు రేంజ్ డిఐజి గా శ్రీ సిహెచ్. విజయ రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో... కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్,నంద్యాల జిల్లా ఎస్పీ.కె.రఘువీర్ రెడ్డి, కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ , అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు ఉన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం

- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి

**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరాం అధ్యక్షతన కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్జే మలికల్ హాజరై నారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలను వేసి రెండు కులాల పాలన పోవాలి బహుజన కులాల పాలన రావాలి అనే పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ బహుజనలకు రాజ్యాధికార మే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని అందుకు బహుజనులు అందరూ కలిసికట్టుగా బహుజన సమాజ్ పార్టీని బలపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్వతంత్రం వచ్చినప్పుడు నుండి 75 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలు రెడ్లు మరో 25 సంవత్సరాలు కమ్మ అగ్రకుల సామాజిక వర్గానికి చెందినవారు రెండు కులాల వారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారన్నారు బహుజనలకు ఎటువంటి రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయలేదని జనాభా ప్రాతిపదికన బహుజన సంఖ్యను బట్టి రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా కేవలం బహుజనులను వాడుకుంటున్నారని ఆరోపించారు. రానున్న 2024 సార్వత్రిక ఎలక్షన్లలో కడప జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టి బహుజనలందరూ ఏకమై బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా రాజ్యాధికారంలో బహుజనుల యొక్క ఆత్మగౌరవాణి నిలబెట్టుకోవాలని బహుజన్ సమాజ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు వారు పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి బద్వేల్ సమన్వయకర్త సగిలి గుర్రప్ప జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరాం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్సిరాం ఓటు హక్కు ద్వారా నా బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజులవుతారని అంబేద్కర్ కన్నా కళలను సహకారం చేస్తూ మాన్యశ్రీ కాన్సిరాం ఉత్తర ప్రదేశ్ లో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఎమ్మెల్యేలను, ఎంపీలను చేయడమే కాకుండా నాలుగుసార్లు దళిత శ్రీ బెహన్ కుమారి మాయావతి గారిని ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రాజ్యాధికారానికి బహుజనులు ఎటువంటి వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని రుజువు చేయడం



జరిగిందన్నారు. కావున రానున్న సార్వత్రిక ఎలక్షన్లో తమ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేలా రెండు కులాల పాలన పోవాలి బహుజన కులాల పాలన రావాలి అనే నినాదంతో పనిచేసి ఏనుగు గుర్తుకు ఓటు వేసి కాన్సిరాం సార్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాలను అమలు చేయడం ద్వారా బడుగు బలహీన వర్గాల వారిని అసెంబ్లీకి పంపించే ఆలోచనతో ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు దానం బాబు జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు నాగార్జున నాగయ్య ఏసోబు భాష మహిళా కార్యకర్తలు బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం

- జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్

**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అందే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ జి.గణేష్ కుమార్ తోపాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులకు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారాలను అందించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. అందులో.. వి.ఎన్. పల్లె మండలం అడవి చెర్లోపల్లెకు చెందిన జే. పెద్ది సుబ్బన్న.. మండలంలోని కొమ్మద్ది పరిధిలో.. జిఎ.న్.ఎస్.ఎస్. కాలువల నిర్మాణం కోసం గ్రామ పొలాలు, బోర్లకు అవార్డు మంజూరైంది కానీ ఇంతవరకు పరిహారం అందివ్వలేదని కొరమర్పించాలని కోరుతూ.. జిల్లా స్పందనలో అర్జీ సమర్పించుకున్నారు. అదేవిధంగా కడప పట్టణానికి చెందిన కోరా ఓబులమ్మ.. కడపాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో మేనేజర్, ఏవో పోస్టు ఖాళీగా ఉమ్నాయని తనకు అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా స్పందనలో అర్జీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, హౌసింగ్, డ్వామా పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, డిఎమ్ హెచ్ ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు



**కౌతాళం, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు నుండి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలకు తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్లు అసెంబ్లీ ముట్టడికి వెళ్తే తగిన చర్యలు తీసుకుంటామని ఈరోజు కౌతాళం పరిధిలోని గ్రామ సర్పంచులు నోటీసులు జారీ చేస్తూ సహకరించాలని కోరడమైనది కౌతాళం ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి .ఈ కార్యక్రమములో గోతులదోడ్డి సర్పంచ్ లక్కే గోవిందు, పొదలకుంటా సర్పంచ్ రంగస్వామి మరియు తిప్పలదొడ్డి సర్పంచ్ మల్లయ్య పాల్గొని అధికార పార్టీ సర్పంచ్ నిధులను తమ అవసరాలకు వినియోగించుకొని సర్పంచులను రోడ్ మీదకు నెట్టేసింది అని రాష్ట్రములో ఏ ఒక్క సర్పంచ్ కూడా సంతోషంగా లేరని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని, ఎస్ఐ కోరిక మేరకు నోటీసులను అందుకొన్నాం అని టీడీపీ సర్పంచులు తెలిపారు.

# నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారుల బాల్యం పదిలం




**కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

నులిపురుగుల నివారణకు గాను చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారి బాల్యాన్ని పదిలంగా ఉంచుతోందని అందుకుగాను తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్య, అనుబంధ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రతి సంవత్సరం రెండు సార్లు (ఫిబ్రవరి 10వ తేది, ఆగస్టు 10వ తేదిలలో) నిర్వహించడం జరుగతుందన్నారు. అందులో భాగంగా మొదటి విడత ఫిబ్రవరి 10వ తేదిన మాత్రలు పాఠశాలకు పంచాల్సి ఉండగా, రెండవ శనివారం పాఠశాలకు సెలవు ఉన్నందున ఫిబ్రవరి 9వ తేదినే పిల్లలందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందుకుగాను అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సుమారు 6,08,249 మంది చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఒకవేళ ఫిబ్రవరి 9వ తేది సదరు మాత్రలు తిస్కోని వారికి మరల మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఫిబ్రవరి 16వ తేది కూడా సదరు మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండలజోల్ మాత్రలు తీసుకున్న పిల్లలు స్కూల్లోనే రెండు గంటల పాటు ఉంచుకోవాలన్నారు. మండల కేంద్రాలకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలను ఎంపిడిఓల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలకు, పిహెచ్సి కేంద్రాలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, డిఎంహెచ్ఓ డా.రామ గిడ్డయ్య, ఆర్బిఎస్కె కో-ఆర్డినేటర్ డా.హేమలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

**స్పందనలో జిల్లా అదనపు ఎస్.పి.శ్రీ లోసారి సుధాకర్**



**కడపసిటీ, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) :**

బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకో వాలని అదనపు ఎస్పీ(అడ్మిన్) శ్రీ లోసారి సుధాకర్ పోలీసు అధికా రులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్ ) లోసారి సుధాకర్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు అదనపు ఎస్.పి(అడ్మిన్) సూచించారు.

## కోడూరు, రాజంపేట అసెంబ్లీకి-రాజంపేట పార్లమెంటుకు దరఖాస్తు సమర్పించిన చీకటి చార్లెస్



**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

సోమవారంకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ రాజంపేట, కోడూరు అసెంబ్లీ స్థానానికి, రాజంపేట పార్లమెంటు స్థానానికి దరఖాస్తులను సమర్పించారు. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా సేవాదళ్ చైర్మన్ గా, 2017 లో పిసిసి సభ్యునిగా, 2018 జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా అనేక పదవులతో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన చీకటి చార్లెస్ కు అధిష్టానము అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామరాజ్యం రావాలంటే చంద్రబాబు రావాలి

- కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ రెడ్డప్ప గారి మాధవి



**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రామరాజ్యం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి సోమవారం 11వ డివిజన్లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలకు ఆమె సూచించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు టిడిపి మేనిఫెస్టో పథకాల కరపత్రాలను అందించి, వాటి లబ్ధిని తెలియపరచి, టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు అవుతాయని చెప్పారు. ఈ ప్రభుత్వ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, అభివృద్ధిని నిర్వీర్యం చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేసిందని ఆమె మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు రాక పోరుగు రాష్ట్రాల్లో చాలి, చాలని జీవితాలకు పని చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని, దానికి కారణం ప్రభుత్వం కాదా అని ఆమె నిలదీశారు. ప్రతి ఏడాది జాబు క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగాలు ఇస్తామని జగన్ ప్రభుత్వం మోసం చేసింది. యువత, నిరుద్యోగులను గుర్తు చేసుకోవాలని ప్రభుత్వ తీరును ఆమె గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ యువతకు హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు పట్టం కట్టాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, పల్లా రాము డివిజన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కడప నగరంలోని ఐటిఐ వద్ద గల గాంధీ పార్క్ కు తాళం



**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

కడప నగరంలోని ఐటిఐ వద్ద గల గాంధీ పార్క్ కు తాళం వేయడంతో బయట కూర్చుని ఉన్న సీనియర్ సిటిజన్స్ డైలీ వృద్ధులైనటువంటి వారు సాయంకాలం పూట సేద తీరటానికి వాకింగ్ చేయడానికి పార్కును ఉపయోగించుండగా ఇట్లా తాళం వేయటం అమానుషం అని వృద్ధులు వాపోయారు. చిన్నపిల్లలు యవనస్తులు అయితే గోడదుంకి లోపలికి వెళుతునారు, చిన్నపిల్లలు సాయంత్రం సమయంలో పార్క్ లో ఆడుకుంటానికి అవకాశం కల్పించాలని నాయకుల్ని కోరారు.

# రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన గెలుపు తథ్యం





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

వైసీపీ ని గద్దె దింపడానికి తాము సిద్దం సంసిద్ధమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని వసంత పేట (రామేశ్వరం)లో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి.సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అట్ట హాసంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి హాజరయ్యారు. ముందుగా గాంధీ రోడ్డు మున్సిపల్ మోటు వద్ద నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా నూతన కార్యాలయం వద్దకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రామేశ్వరంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన సిద్దం కు ప్రతిగా ఆ పార్టీని గద్దె దింపేందుకు తాము కూడా సిద్దం, సంసిద్ధమని, టిడిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోసం సిద్దంగా వున్నారని వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలతో పాటూ, కడప పార్లమెంట్ స్థానాన్ని కూడా టిడిపి కైవసం చేసుకోనుందని స్పష్టం చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన చూసి ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తారని నమ్మి ఓటేసిన జిల్లా వాసులకు చేదు అనుభవం ఎదురైందన్నారు. కేవలం జగన్ సీఎం కుర్చీ కోసమే అబద్దాలతో గద్దె ఎక్కారని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పించక, ధరలు పెరిగి మహిళలు, ఫించన్ల కోతతో పలువురు లబ్ధిదారులు, గిట్టుబాటు ధరలు లేక రైతులు నిరాశ, నిస్పృహలతో వున్నారని వివరించారు. ప్రస్తుతం టిడిపికి వున్న ఆదరణ తో గతంలో పార్టీని వీడి వెళ్లినవారు కూడా తిరిగి వస్తున్నారని తెలిపారు. కడపలో వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, టిడిపిని జిల్లాలో అన్ని స్థానాలలో గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన 150 నుండి 160 స్థానాలలో గెలవడం తథ్యమన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు ఆనందకరమన్నారు. ప్రజలు వారి సమస్యలను ఇక్కడ తెలిపితే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికలలో ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. 2024లో రాష్ట్రంలో, ప్రొద్దుటూరులో టిడిపి గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ జబీవుల్లా, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, సోములవారిపల్లే మాజీ వార్డు మెంబర్ పూల ఖాజా, టిడిపి నాయకులు, జనసేన నాయకులు శివ కళ్యాణ్ రెడ్డి, మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు బీజేపీ గడప గడపకు కమలం

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్




**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల సందర్భంగా పల్లె పల్లెకు బిజెపి గడపగడపకు కమలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ తెలిపారు. సోమవారం వేంపల్లి బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 9,10,11 తేదీలలో పల్లెకు పోదాం బిజెపి కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఉన్న బాధ్యత గల ప్రతి కార్యకర్త మూడు రోజులు వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి పనిచేయాలని చెప్పారు నరేంద్రమోడీ గత పది సంవత్సరాల లో చేసిన అభివృద్ధి, వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికివెళ్లి వివరించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన వారిని కలిసి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి మోడీ సందేశం వినిపించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ ని 3వ సారి గెలిపించి దేశాన్ని ముందుకు నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చేయాలంటే నరేంద్ర మోడీ ప్రభుత్వమే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామచంద్రా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఎన్. సునీల్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మునగల చంద్ర , మహేష్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కోట తహసీల్దార్

**కోట, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

మండల తహసీల్దార్గా నూతనంగా డి.నాగరాజు రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఇక్కడ పనిచేసినటువంటి తాహాసిల్దార్ పద్మావతిని ప్రకాశం జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా వేమూరు మండలం నుండి డి.నాగరాజా రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా తాహాసిల్దార్ కార్యాలయం అధికారులు,సిబ్బంది పూలమాలతో సన్మానించి ఆహ్వానం పలికారు.



## రాష్ట్రం అభివృద్ధి కోసం జగనన్న మళ్లీ సీఎం కావాలి



**కడప అర్బన్, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మల్లీ సిఎం కావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని వైఎస్ఆర్ సీపీ నాయకులు 16 వ డివిజన్ ఇన్చార్జి నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బూతు కన్వీనర్ కానగల సుబ్బరామయ్య లు అన్నారు సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని 16 డివిజన్ ఆర్ పి ఎస్ కాలనీ, మామిళ్ళ పల్లె గ్రామంలో వారు ఎన్నికల యుద్దానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారికి అందిన నవరత్నాల పథకాల గురించి ప్రజలకు వివరంగా చెబుతూ జగన్ న్ను రెండవసారి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ని మారో సారి ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు చెబుతూ ప్రచారం చేశారు ఇందుకు ఆర్ పి ఎస్ కాలనీ ప్రజలు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ని మెజారిటీతో గెలిపిస్తామని ప్రసాద్ రెడ్డి తో ప్రజలందరూ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహ సారథులు ,ఆర్ పి ఎస్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గండి శ్రీవీరాంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు



**కడప సిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు సోమవారం జరిగిన స్వామివారి హుండీల లెక్కింపులో 66 రోజులకు గాను 14,05,372 రూపాయలు, అన్నదానము హుండీ ద్వారా 14,753 రూపాయలు, 8 గ్రాముల 200 మి.గ్రా బంగారం, 520 గ్రాముల 340 మి.గ్రా వెండి వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ, పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్దన్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఏపీజీబీ మేనేజర్ అశోక్ కుమార్, పోలీసు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది మరియు కళ్యాణ కట్ట క్షురకులు పాల్గొన్నారు.

# స్పందన విజ్ఞప్తులకు శాశ్వత పరిష్కారం చూపండి

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ సోమవారం అధికారులను ఆదేశించారు. సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. గూడూరు నియోజకవర్గంలో నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక పంపాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తొందరగా క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. దార రాధా అనే మహిళ ఆర్డీవో కిరణ్ కుమార్ కు అర్జీ సమర్పిస్తూ గత రెండు సంవత్సరాలుగా పెన్షన్ కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాలు చుట్టూ, సచివాలయం చుట్టూ ,తిరుగుతున్నానని స్పందించకపోగా, న్యాయం జరగడంలేదని ఆయనకు తెలియజేసింది. ఆయన వెంటనే స్పందిస్తూ సమంత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆమెకి న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## శ్రీ షిర్డీ అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో కటికా నారాయణకు ప్రతినెల 1000 రూపాయలు అందజేత



**కోట, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య ఆధ్వర్యంలో వృద్ధులైన కటికాల.నారాయణ కు ప్రతి నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వారికి సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య మాట్లాడుతూ నెల్లూరు పట్టణానికి చెందిన ఓరుగంటి.ఫనేంద్ర కుమార్ చేయూత ప్రకారం నారాయణ కు ఆర్థిక సాయం అందించామని అన్నారు. కటికాల. నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నడంతో ప్రతినెలా ఓరుగంటి.పనేంద్ర కుమార్ సహకారంతో వెయ్యి రూపాయలు చొప్పున అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పన్నగం.సాయి, వెంపులూరు.బాబురావు ఉన్నారు.

## విద్యుత్ సర్వీస్ ఛార్జీలు కట్టినా.. రైతులకు విద్యుత్ సరఫరా నిలిపివేత

- మండిపడుతున్న గ్రామంలోని రైతులు
- కొంతమంది విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో చేతికొచ్చిన పంట ఎండిపోయే పరిస్థితి

**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**




రైతులు పంట పండించాలంటే నీరు ఎంత ముఖ్యమో.. విద్యుత్ కూడా అంతే ముఖ్యం. అయితే వరికుంటపాడు మండలం లోని తూర్పు బోయమడుగుల గ్రామంలో రైతులు కరెంట్ బిల్లులు చెల్లించిన విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయడంతో చేతికొచ్చిన పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. మొదలే ప్రకృతి వైపరీత్యాల వలన వర్షాలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో విద్యుత్ బోర్డ్ ద్వారా బ్రతుకు జీవుడా అంటూ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటే విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించిన కొంతమంది క్షేత్రస్థాయి అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడం తిరిగి విద్యుత్ సరఫరా అందించకపోవడంతో స్థానిక రైతులు ఆందోళనతో మనోవేదనకు గురవుతున్నారు. వ్యవసాయ బావులకు కరెంట్ బిల్ ఉచితమే అయినా ప్రతీ మోటార్కు సర్వీస్ ఛార్జ్ కింద నెలకు రూ.30 కట్టాల్సి ఉంటుంది. బకాయిల వసూలు చేపట్టిన అధికారులు.. బిల్లులు కట్టినా రైతుల మోటార్లకు కరెంట్ కట్ చేశారు. ఇలా వారం రోజులుగా కరెంట్ లేక చేతికి వచ్చిన వరి పంట ఎండి పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బావులకు వెంటనే విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులను కోరుచున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## శ్రీసిటీలో పర్యటించిన కేంద్ర పర్యావరణ & అటవీ శాఖ ఉన్నతాధికారుల బృందం

- సుస్థిర పర్యావరణ అభివృద్ధి చర్యల పట్ల ప్రశంస

**శ్రీసిటీ, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



చెన్నైలోని పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ వి. జార్జ్ జెన్నర్, ఐఎఫ్ఎస్, శ్రీసిటీని సోమవారం సందర్శించారు. ఈ పర్యటనలో శ్రీయుతులు యువరాజ్, ఐఎఫ్ఎస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ చెన్నై బాలాజీ, ఐఎఫ్ఎస్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ విజయవాడబీ మరియు రామాయపట్నం పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పి. ప్రతాప్ రెడ్డి కూడా పాల్గొన్నారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి ఘనస్వాగతం పలికి, బిజినెస్ సిటీ యొక్క ముఖ్య అంశాలను వారికి వివరించారు. పారిశ్రామిక పార్క్ యొక్క కర్బన్ సూన్యత స్థితిని అందుకోవడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ, పారిశ్రామిక వృద్ధి మరియు సుస్థిరత మధ్య సంపూర్ణ సమన్వయంతో ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని ఆయన చెప్పారు. శ్రీసిటీలో ప్రకృతికి ఇస్తున్న ప్రాధాన్యతను పేర్కొంటూ, 'స్వచ్ఛమైన వాతావరణంలో పరిశ్రమలు మరియు జీవావరణం మధ్య సామరస్య సమ్మేళనాన్ని డాక్టర్ జార్జ్ జెన్నర్ ప్రశంసించారు. డాక్టర్ సన్నారెడ్డి కృషిని కొనియాడుతూ, చెన్నైకి అత్యంత సమీపంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలతో ఇంత చక్కటి ప్రణాళికతో కూడిన నగరాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఇంత చక్కని, పరిశుభ్రమైన, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ, విదేశాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పరచి, వేలాది మంది స్థానిక ప్రజలకు శ్రీసిటీ జీవనోపాధిని కల్పించటం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వారందరూ వివిధ ప్రదేశాలలో పర్యటించి, ఇసుజు మోటార్స్ ఉత్పత్తి యూనిట్‌ను సందర్శించారు. శ్రీసిటీ యొక్క మౌళిక సదుపాయాలు మరియు పర్యావరణ అనుకూల వాతావరణం పట్ల ఆకర్షితులైన వారంతా, దాని పరిపూర్ణ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, స్థిరమైన పట్టణీకరణ సూత్రాలు, ఉద్యోగ కల్పనపై ఆసక్తి, మరియు పరిసర ప్రాంతంపై చూపుతున్న సానుకూల ప్రభావం వంటి వివిధ అంశాలను ప్రశంసించారు.

## రోడ్ల మరమ్మతులను త్వరలో చేపట్టాలి

- సిద్ధవరం సర్పంచ్ ఇంగిలాల.సుజాతమ్మ భర్త ఇంగిలాల.రామయ్య వెల్లడి

**కోట, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



ఉత్తమ నెల్లూరు నుండి సిద్దవరం గ్రామం వరకు ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లను త్వరలోనే మరమ్మతులు చేపట్టాలని వైసిపి సీనియర్ నాయకులు ఇంగిలాల.రామయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల మిచాంగ్ తుఫాను వల్ల రోడ్లు కి ఇరువైపులా మట్టి కొట్టుకుపోవడం వల్ల రోడ్లంతా గుంతలు ఏర్పడ్డాయని,దీంతో ఉదయం నుండి రాత్రి వరకు ఎంతోమంది ప్రయాణికులు వాహనాల్లో అనునిత్యం తిరుగుతూ ఉంటారని అన్నారు. రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని, ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా ప్రయాణికుల రాకపోకలకు ఆటంకాలు తలెత్తకుండా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా కోట మం డలం ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటుచేసిన జగనన్న చెబుతాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కి కూడా వినతి పత్రాన్ని అందజేశామని రామయ్య తెలిపారు. కానీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని వాపోయారు. ప్రస్తుతం ఇప్పటికైనా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రోడ్ల మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

## నిరుపేదలకు సంజీవిని ఆరోగ్య రథం వైద్య సేవలు

- పాల్గొన్న కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలం లోని బత్తినవారిపల్లి గ్రామం లో రామాలయం వద్ద సోమవారం నాడు కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం వైద్య సేవలు నిర్వహించారు. సంజీవిని ఆరోగ్య రత్ వైద్య సేవలు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని అనారోగ్య సమస్యలు ఉన్న వారు పాల్గొని ఉచితముగా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వారికి వైద్య సిబ్బంది సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం సంజీవని ఆరోగ్య రథం ద్వారా అందుతున్న వైద్య సేవలు గురించి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల మాల్యాద్రి, ఇర్ల మాలాద్రి, కాకర్ల హుస్సేన్ నాయుడు, సయ్యద్ చాంద్, రాయవరపు వెంకట రత్నం, కాకర్ల కొండయ్య, షేక్ రసూల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వంజివాక పంచాయితీలో నూతనంగా సచివాలయం ప్రారంభం

- కమిట్మెంట్ ఉండే నాయకుడు వైయస్. జగన్మోహన్ రెడ్డి

**కోట, ఫిబ్రవరి5 (శ్రీచక్ర) :**



కమిట్మెంట్ ఉండే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని వైసిపి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరీగా మురళి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని వంచివాక పంచాయతీలో సీనియర్ వైసీపీ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా సచివాలయ కేంద్రాన్ని వైసిపి గూడూరు నియోజకవర్గం ఇన్చార్జి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలు,ప్రశ్నించే గుణం ఉండే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, ఓ ప్రక్క తండ్రిని పోగొట్టుకొని, మరోపక్క కాంగ్రెస్ నుండి బయట రావడం, మరో ప్రక్క రాష్ట్రం వేరవడం ఇన్ని ఒడిదుడుకులు జరిగినా అలాంటి సమయంలో ధైర్యంగా,నిబద్ధత,ఆత్మ స్థైరంతో నూతనంగా వైసీపీ పార్టీ పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా బీసీలకు ఒక బ్యాక్ బోన్ గా ఉంటూ ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. అదే టిడిపి ప్రభుత్వంలోని చంద్రబాబు నాయుడు బీసీలను అనగదొక్కడం జరిగిందన్నారు. రాష్ట్ర పరిపాలనలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలనే దిశ నిర్దేశంతో వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడం జగన్మోహన్ రెడ్డి యొక్క దృఢ సంకల్పం అని ముక్తకంఠంగా చెప్పారు. అనంతరం సీనియర్ వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,వాకాడు మాజీ ఏఎంసీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మరెన్నో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఏర్పాటు చేయడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ వైయస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,చిల్లకూరు దశరథ రామిరెడ్డి, కోట బిట్టు 2 ఎంపిటిసి షేక్.మొభీన్ భాష, చెందోడు యువ నాయకుడు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,జడ్పిటిసి దాసరి. కోటయ్య,ఎంపీపీ దాసరి. అంజమ్మ,వంజివాక ఎంపీటీసీ ఏంబేటి.శశి, సర్పంచ్ పాముల.అంకమ్మ, దువ్వూరు రమణారెడ్డి, యరటపల్లి.మధుసూదన్ రెడ్డి,చెంచు రాఘవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి,నాగూర్ రెడ్డి,రాధాకృష్ణారెడ్డి, ఎంపీడీవో శంకరయ్య,ఎస్సై నాగబాబు,తదితర వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తక్షణమే తిరుపతిని రాజధాన్ని చేయడం ఖాయం



**కోట, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే తిరుపతిని రాజధానిని చేయడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని సిద్ధవరం,ఉత్తమ నెల్లూరు, ఉచ్చూరు వారి పాలెం,కొక్కుపాడు గ్రామాల్లో కేంద్ర మాజీ మంత్రి చింతా. మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అనే కరపత్రాలను అందజేయడమే కాకుండా ప్రస్తుత అధికార పార్టీలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా ఆగిపోయాయని, అదేవిధంగా ప్రజలకు చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గూర్చి ప్రజలును చైతన్య పరిచే లాగా అవగాహన కల్పిస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా తిరుపతిని రాజధాన్ని చేయాలనే కోరిక నాలో ఉందన్నారు. అదేవిధంగా దుగరాజపట్నం పోర్టును కూడా నిర్మించి లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ ప్రాంత ప్రజలు నిరుపేదల నుండి ధనవంతులుగా మారే అవకాశాలు మరెన్నో ఉన్నాయని అన్నారు. అంగన్వాడీలు,మున్సిపల్ కార్మికులు,శ్రీ సిటీ కార్మికులు అభివృద్ధికి, రైతులకు రుణమాఫీ గిట్టుబాటు ధర, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వగలిగే శక్తి సామర్థ్యం కాంగ్రెస్ ప్రభుత్వం కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంటా.శ్రీనివాసులు రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుంపల నాగరాజ్,తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి,కోట మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, వాకాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వరదయ్యపాలెం గ్రామ సచివాలయం హెల్పర్ అసిస్టెంట్ గోపికృష్ణ



**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర) :**

హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పి రజిని అనే మహిళకి ఫెన్షన్ పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం గ్రామ సచివాలయంలో హెల్పర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గోపికృష్ణ తన మానవత్వాన్ని చాటుకున్నారు. వరదయ్యపాలెం సచివాలయం2 పరిధిలో ఉంటున్న బలిజ పాలెం కు చెందిన పి. రజిని వైద్య చికిత్సలుకు తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. దీంతో ఫిబ్రవరి నెల ఫెన్షన్ పంపిణీలో భాగంగా హెల్పర్ అసిస్టెంట్ గోపికృష్ణ స్వంత ఖర్చులతో రజినీ వద్దకు చేరుకొని ఫెన్షన్ అందించారు.తన మానవత్వంని చాటుకున్నారని నిస్వార్ధంగా పనిచేస్తున్న హెల్పర్ అసిస్టెంట్ గోపికృష్ణ ను మండల ప్రజలు, అధికారులు, తన తోటి పనిచేస్తున్న సహచర హెల్పర్ అసిస్టెంట్లు, ప్రశంసిస్తున్నారు.

## మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొండిలైజ్ సహకారం





**వరదయ్యపాలెం, ఫిబ్రవరి5 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెంలో ఈరోజు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశా నందు 6, 7,8 తరగతులకు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం, మరియు స్పోర్ట్స్ డ్రెస్సులు ప్రదానం చేశారు. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొండిలైజ్ సహకారంతో ఈరోజు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, వరదయ్యపాలెం నందు 6, 7, 8 తరగతులకు కబడ్డీ టోర్నమెంట్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం ,మరియు స్పోర్ట్స్ డ్రెస్సులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమ నందు, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వ్యాయామ దర్శకులు బందిలి కుమార్, రమేష్ మరియు మ్యాజిక్ బస్సు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుమంత్, కోచ్ కిరణ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## అక్రమ మద్యం వ్యాపారులపై పామూరు ఎస్సై ఉక్కుపాదం

**పామూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



పామూరు పట్టణంలో 100 అక్రమ మద్యం బాటిళ్లు కలిగిన ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతను ప్రయాణిస్తున్న కారును సీజ్ చేసిన పామూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామూరు మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా యువకులు మద్యపానం గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అలవాటు పడి జీవితాలను దుర్భరం చేసుకోవద్దని అన్నారు.

## నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పువ్వాడి

**పామూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



పామూరు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సైదుబాబును మర్యాదపూర్వకంగా కలిసి పూలదండతో శాలువాతో ఘనంగా సన్మానించిన పామూరు మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, దండే తిరుపతయ్య, యాట రాఘవేంద్ర పలువురు వైసీపీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వైస్ విగ్రహానికి తృటిలో తప్పిన ముప్పు







● **అదుపుతప్పి వైఎస్ విగ్రహ బ్రాడికేర్లను ఢీకొన్న లారీ**

**రైల్వే కోడూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక టోల్గేట్ వద్ద వెలసి ఉన్న, వైఎస్సార్ విగ్రహం చుట్టూ ఉన్న ఇనుప కమ్ములను ఏపీ జీరో ఫోర్ టి డబ్ల్యు 3995 నంబర్ గల లారీ అదుపుతప్పి వైయస్సార్ విగ్రహానికి చుట్టూ ఏర్పాటు చేసి ఉన్న ఇనుప కొమ్ములను ఢీకొనడం జరిగింది. దీనితో ముందు ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎటువంటి ఇబ్బంది కలగలేదు. అయితే లారీ ఢీకొన్న ప్రదేశానికి పక్కనే విద్యుత్ స్తంభానికి ఢీకొని ఉంటే పెద్ద ప్రమాదమే పొంచి ఉండేది. పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు, ఢీకొన్న లారీకి బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో సుమారు గంటసేపు పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఇది తెలుసుకున్న రైల్వే కోడూరు పట్టణ ఉపసర్పంచ్ శివ సాయి తక్షణమే క్రేన్ తీసుకొచ్చి క్రేన్ సహాయముతో లారీని పక్కకు తరలించి ట్రాఫిక్ ను నియంత్రించ గలిగారు.విగ్రహం వద్ద లారీ ఢీకొన్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీ ఎత్తున విగ్రహం వద్దకు చేరుకున్నారు. కానీ ఫుట్పాత్ పైకి షాపులు ఉండబట్టే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు విశ్లేషకులు తెలుపుతున్నారు

## కనిగిరి మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కె.డానియల్ జోసఫ్

**కనిగిరి, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) :**



కనిగిరి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కే. డానియేలు జోసఫ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రొద్దుటూరు మున్సిపాలిటీ రెవెన్యూ అధికారిగా పనిచేస్తు కనిగిరి కమిషనర్ గా బదిలీ అయ్యారు.నూతన కనిగిరి మున్సిపాలిటీ కమిషనర్ కే.డానియల్ జోసఫ్ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లు ప్రజా ప్రతినిధులు శాలువాతో పూల మాలతో ఘనంగా సన్మానించి పాలక సిబ్బంది తో పరిచయ కార్యక్రమం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిల్ సిబ్బంది మొత్తం సహకారం అందిస్తుందని అన్నారు. పెండింగ్ ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ డానియెల్ జోసఫ్ కృషి చేయాలని కోరారు.కమిషనర్ డానియెల్ జోసఫ్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో పారిశుధ్యం రెవెన్యూ ఆదాయం పై ప్రత్యేక ద్రుష్టి సారిస్తునట్లు తెలిపారు.మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా పని చేస్తానన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అందరూ సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, మాణిక్యరావు ,మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక స్థానం ఉంది


**డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. మాజీ శాసనసభ్యులు కనిగిరి**

**పామూరు, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) :**



ఆర్య వైశ్యులు దానాలు చేయడంలో, సమాజానికి సేవ చేయడంలో ముందు ఉంటారని, భారతదేశ చరిత్రలో, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక స్థానం ఉందని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక అనిల్ గార్డెన్స్ నందు డాక్టర్ ఉగ్ర తో ఆర్యవైశ్యుల ఆత్మీయ పరిచయ కార్యక్రమం తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో డాక్టర్ ఉగ్ర, పువాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ పామూరు పట్టణంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఉగ్ర కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రత్యక్షంగా ఆర్యవైశ్య పరిచయ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న ఆయా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకొని తప్పకుండా పరిష్కరిస్తానని డాక్టర్ ఉగ్ర ఆర్యవైశ్యులకు హామీ ఇచ్చారు.సమాజంలో చైతన్యం తీసుకురాగల సత్తా ఆర్యవైశ్యుల్లో ఉందని ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో పాలకులు చేసే అనాగరిక పరిపాలనతో రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎన్నో ఇబ్బందులకు లోనయ్యారని, ఎందరో ఆర్యవైశ్యులను వ్యాపార పరంగా తీవ్ర ఆవేదనకు గురి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నరసింహారావు, మంచి కంటి వెంకట సుబ్బారావు, కొణిజేటి సుభాషిని, దర్శి మస్తాన్రావు, గాదంశెట్టి గురు నారాయణ, మంచి కంటి రమేష్ బాబు, సేగు కృష్ణయ్య, కొత్తూరి గోపాల్, పోకూరి బాల, ఏల్చూరి బాలకొండలరావ్, కారం శెట్టి వెంకటస్వామి, వేణు, పెసల నరసింహారావు, కోట సురేష్ బాబు, కనిగిరి కోట సురేష్, సోమిశెట్టి శ్రీనివాసులు, గిరి, వెలుగూరి చంద్ర, మొగులూరు మధు, పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వతహాగా ప్రత్యక్షంగా రాజకీయాలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యులు ఆదివారం జరిగిన టిడిపి ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరు కావడంతో పట్టణ ఆర్యవైశ్యులు టిడిపి వైపు మొగ్గు చూపుతున్న తున్న సమాచారం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్లు



**పామూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

పామూరు నూతన తాసిల్దార్ షాకీర్ పాషను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు, సభ్యులు.

## మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ



**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి5 (శ్రీ చక్ర) :**

ఒంగోలు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు పూర్వపు జడ్జి వి.నాగేశ్వరరావు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యండమూరి రచించిన వంద సూత్రాలు పుస్తకాన్ని బాగా చదివి మంచి మార్కులతో మీ స్కూలుకుమీ మీ తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. చెడు స్నేహాలకు అలవాట్లకు బానిసలు కాకుండా సెల్ఫోన్ టీవీలకు దూరంగా ఉండి మీ ఉపాధ్యాయులు చెప్పే చదువులు శ్రద్ధగా అర్థం చేసుకొని మంచి మార్కులతో విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ మెజీషియన్ బివి. రామన్ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనతో ఉండాలని కోరుతూ మ్యాజిక్ రూపంలో విద్యార్థులను చైతన్యపరిచాడు. సిఐటియ నాయకులు పసుపులేటి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .చిన్న వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు .సభ అనంతర విద్యార్థులకు పుస్తకాలతో పాటు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.

## ల్యాండ్ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా మేరుగు ముక్కంటి

**భీమవరం, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**



పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రైట్ మెయిన్ కెనాల్ యూనిట్ 2 ఏలూరుకు సంబంధించి ల్యాండ్ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా మేరుగు ముక్కంటి సోమవారంబాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# భూహక్కు చట్టాన్ని రద్దు వెంటనే చేయాలి

**రామచంద్రపురంలో న్యాయవాదులు నిరసన**

**రామచంద్రపురం, ఫిబ్రవరి5(శ్రీచక్ర) :**

భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులను హరించే భూ హక్కు చట్టాన్ని నిలిపివేయాలని న్యాయవాదులు నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన జి.ఓ. 512 ని రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్.ఒ.ఆర్. చట్టాన్ని సవరణ చేస్తే సరిపోతుందని, కొత్త చట్టం అవసరం లేదన్నారు. చట్టాన్ని రద్దు చేయకపోతే ఉద్యమం ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా ప్రుధ్వీ, సీనియర్ న్యాయవాదులు డి.పి. శాస్త్రి, బి. సూర్యనారాయణ, ఆర్.వి.జి. సుబ్బారావు, బినయ్ బాబు, ఐ. గంగాధర్, కె.వి.వి. సత్యనారాయణ, తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి!






**భీమవరం, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

ప్రజలు తమ ఇంటినే కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు ప్రబలకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మండలంలోని పెద అమీరం గ్రామంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా సోమవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీధుల్లో తిరిగి ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను సేకరించి వాటిని పంచాయతీ రిక్షా తో బయటకు పంపించి వేశారు. విద్యార్థులు స్వచ్ఛ రహీ, స్వచ్ఛ హమార నినాదాలతో వీధుల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ స్ఫూర్తిని పొందాలని ఆయన బాటలోనే నడుద్దాం అంటూ విద్యార్థులు చేస్తున్న నినాదాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్ వలన ప్రాణాంతకమైన క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా వస్తున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లతో పాటు ఎన్ఎస్-ఎస్ సహాయ కోఆర్డినేటర్ కేఎన్వి సత్యనారాయణ, నాగవల్లి, వెంకట్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సి ఆర్ పి ఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ





**చింతూరు, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**

డొంకరాయిలోని సి ఆర్ పి ఎఫ్ 42వ బెటాలియన్ క్యాంప్ ఆఫీస్ లో సోమవారం డిప్యూటీ కమాండెంట్ బి.రత్నమ్మ ఆధ్వర్యంలో సివిక్స్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ముందుగా సర్పంచ్ సంధ్యారాణి,డిప్యూటీ కమాండెంట్ రత్నమ్మ లు జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా కమాండెంట్ రత్నమ్మ మాట్లాడుతూ సింధువాడ,మెట్టగూడ,గంగవా డ,మంగంపాడు,డొంకరాయి గ్రామాల లోని నిరుపేద మహిళలకు 45 రోజులు పాటు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు.శిక్షణ పొందిన 15 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ లను డిప్యూటీ కమాండెంట్ రత్నమ్మ అందించడం జరిగింది.సివిక్స్ యాక్షన్ ప్రోగ్రాంలో విద్యార్థులు, బెటాలియన్ జవాన్లు దేశభక్తి పాటలకు,గిరిజన సంప్రదాయ నృత్యాలు వేసి చూపరులను అలరించారు.ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో గ్రామస్తులు సిఆర్పిఎఫ్ అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ %జీ%.నితిన్, సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ %జఎ% గౌడ, డొంకరాయి ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఏఎస్పీ రాహుల్ మీనా



**చింతూరు, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలను రక్షించుకోవాలని చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా అన్నారు.రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా చింతూరులోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ఏఎస్పీ రాహుల్ మీనా,చింతూరు సిఐ గజేంద్ర కుమార్,అడిషనల్ డిఎంహెచ్ఓ పుల్లయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నియమాలను ఉల్లంఘించి వాహనాలను నడపడం ప్రమాదకరమని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా కోరారు.అతివేగం వలన ప్రాణాలు సైతం కోల్పోవాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఆనందరావు, రాజేష్,అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు జగదీష్ బాబు, శ్వేతా సాయి పాల్గొనడం జరిగింది.

## కార్పొరేట్లకి అనుకూలంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలి

**ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్**

**భీమవరం, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**





కార్పొరేట్ లకు అనుకూ లంగా తీసుకువచ్చిన ఆంధ్ర ప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని భీమవరం లో జరిగిన జిల్లా స్థాయి ప్రజా సంఘాల సదస్సు డిమాండ్ చేసింది. సోమవారం నాడు ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యం లో స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన ఈ సదస్సుకు లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అధ్యక్షత వహించారు.. సదస్సులో పాల్గొన్న ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ ఈ చట్టం పూర్తిగా సామాన్య ప్రజలకు విరుద్ధమైనదని తెలిపారు.. ఆస్తి హక్కు అనేది ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు... ప్రజలు తమ ఆస్తి హక్కును కాపాడుకోవడానికి పలు చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. ప్రజలు తమ ఆస్తులకు సంబంధించి ఏవైనా వివాదాలు ఏర్పడినప్పుడు ఇప్పటివరకూ అమలులో ఉన్న చట్టాల ద్వారా తమ ఆస్తులను రక్షించుకోగలగుతున్నారని. వివరించారు..అయితే వాటిని అన్నింటినీ కాదని తెచ్చిన ఈ చట్టం వల్ల భూవివాదాల లో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరుగుతుందని తెలిపారు.. భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ళ వెంకట రమణారావు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల తలెత్తే దుష్పరిణామాలను వివరిస్తూ తాము గ్రామాల్లో కూడా అవగాహన సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు కూడా ఈ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. ఈ చట్టం ప్రజలకు, రైతాంగానికి పూర్తిగా వ్యతిరేకమైనదని తెలిపారు.. ప్రజలకు భద్రత కల్పించలేని ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల భూరక్షణ కాకుండా భూ భక్షణ జరుగుతుందన్నారు... ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ ఈ చట్టం రైతుల భూహక్కులను హరిస్తుందన్నారు.కోర్టుల్లో భూ వివాదాలకు సంబంధించిన కేసులు పెరుగుతున్నందునే సత్వర పరిష్కారం కోసం చట్టం తెచ్చినట్లు ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించలేని ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తుగ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు నష్టం కలిగించే ఈ చట్టం రద్దు అయ్యేవరకూ ప్రజలు ఉద్యమించాలన్నారు..ఈ సదస్సులో ఇంకా సి.ఐ.టి.యు.నాయకులు బురిడి వాసుదేవరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కారుమంచి క్రాంతి బాబు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డి.వై.ఎఫ్. ఐ.)జిల్లా కార్యదర్శి డి.ధనుష్ మాట్లాడుతూ ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు... ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.వి.పి.లక్ష్మీ, కౌరు వెంకటేశ్వర్లు, పామర్తి నగేష్, కొప్పర్తి వెంకట సుబ్రమణ్యం తదితరులు మాట్లాడారు... తొలుత వక్తలను లాయర్స్ యూనియన్ నాయకులు పూరిళ్ళ శ్రీనివాస్ వేదిక పైకి ఆహ్వానించగా రామాని కాస్ట్రో వర్మ వందన సమర్పణ చేసారు.

## ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు

- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం
- జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడం ద్వారా క్యాన్సర్ ను అరికట్టవచ్చు : డా. ఎన్. రమణారెడ్డి జెసిఐ



**ఒంగోలుటౌన్, ఫిబ్రవరి5 (శ్రీచక్ర) :**

భారతదేశంలో ప్రతి సంవత్సరం 20,000 మందికి పైగా క్యాన్సర్ బారిన పడుతున్నారని వారిలో పదివేల మంది పైగా మరణిస్తున్నారని, పురుషులలో ముఖ్యంగా పొగత్రాగడం వల్ల గొంతు, లంగ్స్, నోటి క్యాన్సర్ విరివిగా వస్తున్నాయని మరియు పల్లె ప్రాంతాల్లోని మహిళలు పొగాకు నమలడం, చుట్టలు త్రాగడం వలన కేన్సర్ బారిన పడుచున్నారని, పట్టణ మహిళలు రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ల బారిన పడుతున్నారని దీనికి ముఖ్యంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా జీవితాలను కాపాడుకోగలమని హెచ్ సి జి ఎమ్ ఎన్ ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్ రమణారెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరి 4 అదివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ మరియు జెసిఐ అల్యూమిని క్లబ్. వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రంగారాయుని చెరువు కట్టపై గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మరియు ఆంధ్రా హై స్కూల్ నందు క్యాన్సర్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ సి జి ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్. రమణారెడ్డి, డాక్టర్ ఆర్. వి. రఘునందన్ మరియు డాక్టర్ అమర్నాథ్ లు పాల్గొని సభాసదులకు క్యాన్సర్ పై అవగాహన కలిగించారు. 300 మందికి పైగా పాల్గొన్న క్యాన్సర్ అవగాహన సదస్సులో షుగర్ మరియు బిపి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ క్యాన్సర్ మహమ్మారిపై స్కూల్స్, కాలేజీ మరియు వివిధ సంఘాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఐ చైర్మన్ పి. నందకుమార్, అధ్యక్షులు కె వరుణ్ కుమార్, లైన్స్ క్లబ్ సిటిజన్ అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, కార్యదర్శి నోబుల్ చరియన్, కోశాధికారి అడపాల వెంకటేశ్వర్లు మరియు పూర్వ క్లబ్ అధ్యక్షులు నైనాల రామకృష్ణ తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమోఘంగా గణిత ప్రతిభ పరీక్షలో శ్రీ సూర్య విద్యార్థులు ప్రతిభ




**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

రామానుజన్ అకాడమీ (కోనసీమ జిల్లా రామచంద్రాపురం) వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలో స్థానిక అన్నవరప్పాడు లోని శ్రీ సూర్య విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి తెలియచేశారు. ఐదవ తరగతి విద్యార్థి యం. జస్వంత్ జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతి, నాలుగవ తరగతి విద్యార్థి కే. చైతన్య, రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థి పి. జెస్సు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి, తొమ్మిదవ తరగతి విద్యార్థిని కే. ఏకాంకిత రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని మరియు ఇంకా ఏడుగురు విద్యార్థులు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ట్రోఫీలను, పుస్తకాలను, ప్రశంసా పత్రాలను, అందజేశారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని విజయాలను సాధించాలని కోరారు. అన్ని రంగాలలో తమ విద్యార్థులు విజయం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిఎస్సార్ శాస్త్రి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా ఆర్.విక్టర్

**భీమవరం, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**



సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతిని డిపిఓ ఆర్ విక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. కాకినాడ డిపిఓగా పనిచేస్తూ బదిలీపై పశ్చిమగోదావరి డిపిఓగా విధులలో జాయిన్ అయ్యారు. ఇప్పటివరకు పని చేసిన జివికె మల్లిఖార్జున రావు బదిలీపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు డ్వామా ఏపిడిగా బదిలీపై వెళ్లారు.

# దివ్యాంగుల సమస్యలను తీర్చండి :జేఏసీ

**భీమవరం, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**

ఇటీవల భీమవంలోని జరిగిన సమావేశంలో దివ్యాంగుల సమస్యలను తీర్చాలని ఏపీ పిహెచ్‌సిజేఏసి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు దిడ్ల సురేష్ సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణం నందు దిడ్ల సురేష్ అధ్యక్షతన మానవ హక్కుల రిజిస్టర్ చైర్మన్ అడ్వకేట్ యాళ్ళ హనోక్ వర్ధన్ బాబు సమక్షం లో ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా దివ్యాంగుల "భవిష్యత్తుకార్యచరణ సర్వసభ్యసమావేశం " నిర్వహించరు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలన మారినా దివ్యాంగుల జీవితాల్లో ఏమాత్రం మార్పు ఉండడం లేదని ఏ.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దివ్యాంగుల ఓట్లు ఉపయోగించుకుంటున్నారు తప్ప దివ్యాంగులకు చేయూత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వచ్చి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నోటి వెంట "దివ్యాంగులు" అనే నాలుగు అక్షరాలు మాట రాలేదు అని అంటే ఎంతో శోచనీయం అని అన్నారు. ఈ ప్రభుత్వం దివ్యాంగులపై చూపిస్తున్న మొండి వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తప్పనిసరిగా కొన్ని అంశాలను ప్రస్తావించారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క అవివాహ దివ్యాంగునికి రేషన్ కార్డు మంజూరు చేయాలి 10తరగతి ఆపై చదివిన ప్రతి ఒక్క దివ్యాంగునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అని తెలిపారు. చదువు లేని దివ్యాంగులకు ప్రతి ఒక్క జిల్లా కేంద్రంలో దివ్యాంగ ఉపాధి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఉద్యోగ కుటుంబసభ్యులు కలిగి ఉన్న దివ్యాంగులు వారి సొంత ఖర్చులు నిమిత్తం సహాయం చేసేవారు ఎవరు ఉండరు.గనుక మానవత దృక్పథంతో వారికిపింఛను వెంటనే మంజూరు చేయాలి అని అన్నారు. స్వతహాగా గవర్నమెంట్ ఉద్యోగం కలిగి ఉంటే తప్ప ఎట్టి పరిస్థితుల్లో పింఛను తీసివేయకూడదు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించాలి.విభజించిన ప్రతి జిల్లా కలెక్టరేట్లోనూ దివ్యాంగునికి సేవలు కొనసాగాలిప్రతి ఒక్క దివ్యాంగునికి తన స్వతహాగా జీవించే నిమిత్తం ఐదు లక్షల రూపాయలతో కూడిన సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి దివ్యంగుల నివసించేందుకు టిత్కో గృహాలు/ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలిప్రతి ఒక్క జిల్లా నుంచి ఒక దివ్యంగునికి రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి పెరిగిన ధరలకు అనుగుణంగా పించను 3000 రూపాయలు నుండి 6000 రూపాయిలు మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 10000 రూపాయలు అందజేయాలి. దివ్యాంగుల రక్షణ కోసం 2016 చట్టం వెంటనే అమలు చేయాలి. ఈ విధంగా ఈ మా యొక్క అంశాలను పరిగణలోకి తీసుకుని ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఈ మా యొక్క అత్యవసర అవసరతలు తీర్చే ప్రత్యేక హామీ ఇచ్చిన ఎడల రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అందరం కలిసి ఏకతాటిపైకి వచ్చిఆ పార్టీని గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు హానోకు వర్ధన్ బాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన అనంతరం దివ్యాంగులకు చట్టంలో ఉన్న రిజర్వేషన్లు అమలుపరిచేదిశగా ప్రభుత్వాలుపనిచేయాలని లేని యెడల వారి అవసరతలు తీర్చేవారు లేక వారి బాధలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక వారు చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి వీరిని గుర్తించి వీరి అవసరతలు తీర్చాలని కోరారు.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..ఏ ప్రభుత్వం అధికారం వచ్చినా దివ్యాంగులకు మేలు జరగడంలేదని రాబోయే ప్రభుత్వము తో అయిన దివ్యాంగులకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో "దివ్యాంగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి" పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు దిడ్ల సురేష్ మానవ హక్కుల రిజిస్టర్ చైర్మన్ అడ్వకేట్ యాళ్ళ హనూక్ వర్ధన్ బాబు, దుర్గాప్రసాద్ ,పి. వాసు,%ం% దుర్గ తదితరులు పాల్గొన్నారు.





## ప్రత్తిపాడు తహసీల్దార్‌గా ఎస్. నరసింహారావు



**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

ప్రత్తిపాడు నూతన తహసీల్దారుగా ఎస్ నరసింహారావు సోమవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎన్టీఆర్ జిల్లా నందిగామ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గా విధులు నిర్వహించి తాజాగా ప్రత్తిపాడు వచ్చారు. ఇప్పటివరకు ప్రత్తిపాడు తాసిల్దార్ గా విధులు నిర్వహించిన పి.వి.వి. గోపాలకృష్ణ ఏలూరు జిల్లా చింతలపూడి తహసిల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ నరసింహారావుకి కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, పలువురు రాజకీయపార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## వీరవాసరం మండల తాసిల్దారుగా సుశీల దేవి



**వీరవాసరం, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**

వీరవాసరం మండలం తాసిల్దారుగా జే.సుశీల దేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా చందర్లపాడు మండలం నుండి బదిలీపై రావడం జరిగింది. విధుల్లో చేరిన తాసిల్దార్ సుశీల దేవికి డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు పుష్ప గుచ్చాన్ని అందించారు.

## కిర్లంపూడి మండలంలో బీజేపీలో చేరికలు



**కిర్లంపూడి, ఫిబ్రవరి 5 శ్రీ(చక్ర):**

కిర్లంపూడి మండలం గోనెడ గ్రామంలో 80 మందికి పైగా ఆదివారం బీజేపీ పార్టీలో చేరారు. మండల బిజెపి అధ్యక్షులు యడాలి రాంబాబు, నియోజకవర్గం కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ బీజేపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి బీజేపీ పాలనతోనే సాధ్యం అని తెలుసుకొని పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి, పల్లా రాము, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదురెడ్డిని పరామర్శించిన...నేదురుమల్లి



**బాలాయపల్లి, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

వెంకటగిరి వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెందోటి మధుసూదన్ రెడ్డి అనారోగ్యం నుండి కోల్కొని ఇటీవల ఇంటికి విచ్చేసిన నేపథ్యంలో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వెంకటగిరి నియోజక వర్గం కన్వీనర్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సోమవారం చిల్ల కూరు మండలంలోని రెట్టపల్లి గ్రామంలో పరామ ర్శించారు.దేవుడు ఆశీశులు మెండుగా ఉండాయ న్నారు.మీరు బాలాయపల్లి మండల ప్రజలకు చేసిన సేవలు నేటికి మరవలేదని గుర్తు చేశారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

## భాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో



**బాలాయపల్లి, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లా నింద్ర మండలం పనిచేస్తున్న అరుణ సోమవారం ఎంపీడీఓ భాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ మండల పరిషత్తు శాఖలో పనిచేస్తున్నా అధికారులు ప్రజలకు అందుబా టులో ఉండాలని తెలిపారు.సంచవలయం సిబ్బంది ఇప్పటి వరకు ఎలా ఉన్నారో నాకు తెలియదు.సచవలయం సిబ్బంది సమయపాలన పాటించాలి.ప్రజలతో మమోకమైఉండాలన్నారు. ప్రభుత్వం జీతం ఇస్తుంది మనం భాధ్యతగా పనిచేద్దామన్నారు.

## వేమన పద్యాలతో ఆత్మ జ్ఞానమే ఉంది



**బాలాయపల్లి, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

మనిషి ఆందోళన చెందకుండ ఉండేందుకు వేమన పద్యాలతో ఆత్మజ్ఞానం ఉందని సోమవారం మండ లంలోని జయంపు గ్రామంలో త్రైత సిద్ధాంతం- ప్రబోధసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక - శ్రీకాళ హస్తి కమిటీ అధ్యక్షుడు చింత సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వేమన నీతి వాక్యాలు ప్రచారం చేశారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత,వేమన పద్యాల అను బంధ గ్రంథములను ప్రచారం నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను అవగాహన కల్పించి దేవాల యములలోని రహస్యములను, హిందుత్వ ములోని సాంప్రదాయములను, మనపండుగల ఆచరణలోని జ్ఞానార్థములను,వేమన భగవాన్ పద్యాల లోని జ్ఞానం ను తెలియజేయటం జరిగింది. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- శ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు చింతా సుబ్రహ్మణ్యం వెంకటలక్ష్మి, సుధ, శ్రీనివాసులు, అమరావతి, చామంతి, రామకృష్ణ, అనూష, తస్లీమ్, షకీలా, రమణయ్య, పద్మ, భవాని, శేషాద్రి, వెంకట రత్నమ్మ, సురేష్ యాదవ్, జయసుధ, ఉదయ్ కిరణ్, లీలకృష్ణ, ప్రబోధ కృష్ణ, రాజేష్ యాదవ్ తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోండి మరొకసారి బిజెపికి అవకాశం ఇవ్వండి

**బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్**



**గూడూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

బీజేవైఎం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ గారి ఆదేశాల మేరకు ఓటు హక్కు గురించి మరియు కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి గూడూరు లో యువతతో చర్చించడం జరిగింది ఓటు హక్కును వినియోగించుకొని మరొకసారి బిజెపిని గెలిపించాలని యువతతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శివశంకర్ బీజేవైఎం నాయకులు మహేష్ నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి.కృష్ణారెడ్డి

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



వింజమూరు మండల నూతన తాసిల్దార్ గా ఎం వి కృష్ణారెడ్డి సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం లోని పెద్ద ఆరవీడు మండల తహసిల్దారిగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీ పై నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రెవెన్యూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు నేరుగా వచ్చి కలవాలని ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. అదే విధంగా కిందిస్థాయి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తరచూ అర్జీదారులను తిప్పుకోవద్దని సూచించారు.

## విశ్వకర్మ యోజన పథకం అర్హులకు అందించాలి : యకసిరి ఫణి రాజు



**నెల్లూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కేంద్ర ప్రభుత్వ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యకసిరి ఫణి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేయండి. ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టారు.18 రకాల చేతివృత్తులు, సంప్రదాయ వృత్తులు హస్త కళాకారులు ఆత్మగౌరవాన్ని పెంపొందించే పథకంగా విశ్వకర్మ యోజన అని అన్నారు. 60 శాతం ప్రజల అభ్యున్నతి మరియు ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తూ కుటుంబానికి మానసిక స్థైర్యాన్ని కల్పించి దేశ అభ్యున్నతిలో భాగస్వామ్యం చేస్తూ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన గొప్ప పథకం ఇది అని తెలిపారు. ఇటువంటి గొప్ప సంక్షేమం, అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ లో నిర్లక్ష్య చేస్తున్నారు. రాష్ట్రంలో జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నారు.పలు దఫాలుగా వాయిదాలు వేస్తున్నారు. నమోదు కార్యక్రమం కామన్ సర్వీసు సెంటర్లు (సి.ఎస్.సి) సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు కలెక్టరేట్ల వద్దే ఏర్పాటు చేసి చితంగా నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రుసుము వసూల చేస్తున్నారు. సి.ఎస్.సి కేంద్రాల్లో అక్రమ వసూళ్ళు చేపడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ లేకుండా పోవడంతో మీసేవ సెంటర్లు సి ఎస్ సి సెంటర్లో దరఖాస్తుదారుల నుంచి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని దీని పై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన కార్యక్రమాలు అధికారులు నిర్వహించాలని కోరారు. పంచాయతీ లాగీన్ల వద్ద అప్లికేషన్లు పెండింగ్ ఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని అన్నారు. అర్హత కోసం వృత్తికి సంబంధించిన ఏవిధమైన పత్రాలు అవసరం లేకున్నా అవి కావాలంటూ గ్రామాల్లో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. జిల్లాలో ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశాలు కలెక్టరేట్ల వద్దే సరిగ్గా నిర్వహించడం లేదు. నామ మాత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ఉచితంగా నమోదు చేయాలి.అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. దీనికి సంబంధించి వివరాలు అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యకసిరి ఫణి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్ తిరుపతి ఇంచార్ కోసూరు సుధీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ ఉపాధ్యక్షులు నాటక రాణి జయచంద్ర తిరకాల శివ కార్యదర్శి గుంజి కృష్ణ మరియు ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

https://www.sreechakranews.com
రాజమండ్రి/కర్నూలు
శ్రీచక్ర
మంగళవారం | ఫిబ్రవరి | 06 | 2024
Tuesday | 06 | February | 2024
email: sreechakratelugu@gmail.com


# ధైర్యం విజయానికి చిహ్నం..!

- పెద్దలను గౌరవించని విద్య వ్యర్థం..!
- సెల్ ఫోనుకు బానిస కాకండి శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేరుకోండి..!
- ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బిజెపి నాయకులు ముడమాల రమేష్ రెడ్డి

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**

ధైర్యం విజయానికి చిహ్నం అని ధైర్యంగా ముందుకు వెళితే విజయం వరిస్తుందని తల్లి తండ్రి గురువు దైవం ను గౌరవించి వారిని స్మరించుకున్న వారు సరస్వతి దేవి పుత్రులవుతారని ప్రస్తుత జీవన విధానంలో సెల్ ఫోన్ ప్రతి ఒక్కరికి ప్రాముఖ్యత అయిందని విద్యార్థులు వాటికి బానిస కాకుండా శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బిజెపి నాయకులు ముడమాల రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు వింజమూరులోని వై ఆర్ జూనియర్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వింజమూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను పదో తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మడమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున అధిక సమయం చదువుకు కేటాయించి శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్కూలుకు మంచి పేరు తేవడంతో పాటు మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిభ పాటవ పరీక్షలు ఎంతో ఉపయోగకరం అన్నారు. ధైర్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. నియోజకవర్గంలోని 51 ప్రభుత్వ పాఠశాలల నుండి 412 మంది విద్యార్థులు హాజరై పోటీ పరీక్షలో పాల్గొన్నారు. పోటాపోటీగా జరిగిన ఈ పరీక్షల్లో ప్రథమ బహుమతి వి ధనుష్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ సిద్ధన కొండూరు కైవసం చేసుకుంది. రెండవ బహుమతి వింజమూరు మండలం గుండేమడగల జడ్పీ హెచ్ఎస్ కే ఎస్ ఎస్ తమ్మయి గెలుపొందగా మూడో బహుమతి వై నిఖిల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ వింజమూరు కైవసం చేసుకున్నారు. నాలుగో బహుమతి పివిఎల్ తేజశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ జలదంకి ఐదవ బహుమతి కే మధుసూదన్ జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మారెడ్డిపల్లి ఆరో బహుమతి వి అభిలాష జడ్.పి.హెచ్.ఎస్ వింజమూరు ఏడవ బహుమతి పి రోషిని జడ్.పి.హెచ్.ఎస్ జలదంకి ఎనిమిదో బహుమతి ఏ శ్రీనివాసులు జడ్.పి.హెచ్.ఎస్ గుండె మడగల తొమ్మిదవ బహుమతి ఎస్ మహిత్ జడ్.పి.హెచ్.ఎస్ వింజమూరు పదో బహుమతి బినోదిని జడ్.పి.హెచ్.ఎస్ జలదంకి విద్యార్థులు కైవసం చేసుకున్నారు. వీరందరికీ డాక్టర్ కె మాశిలామణి డాక్టర్ షఫీ ఎన్ అంకిరెడ్డి కర్నాటి ప్రసాద్ రెడ్డి యాళ్ల మాల్యాద్రి వనిపెంట సుబ్బారెడ్డి ఏవి మాలకొండ ఈశ్వరరావు వివి సెలమయ్య పి శివారెడ్డి పి కృష్ణారెడ్డి బహుమతులను సమకూర్చారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ మాశిలమణి ని ఆపస్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముడమాల రమేష్ రెడ్డి గురువులందరినీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి వెంగళరెడ్డి జి మాధవరెడ్డి వివి చలమయ్య కే మధుసూదన్ రెడ్డి ఎం శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. ప్రతిభా పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ వారు భోజన వసతి కల్పించారు.



# శ్రీమంతుడు వనిపెంట

- ఆలోచన వచ్చిందంటే చేసి చూపిస్తాడు
- ముల్ల బాటను పూలబాటగా మార్చుకునే సత్తా
- రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**





వింజమూరు మండలంలో ఎంతోమంది రాజకీయ ఉద్దండులు ఉన్నప్పటికీ ఆనతి కాలంలోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన వనిపెంట సుబ్బారెడ్డి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. రాజకీయాల్లో అంచలంచలుగా ఎదుగుతూ మండలాన్ని శాసించే స్థాయికి వెళ్ళాడు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఎమ్మెల్యే స్థాయి రాజకీయాలను కూడా సునాయసనంగా మండల స్థాయిలోనే ఎదిరించి తను అనుకున్న అభ్యర్థిని గెలిపించుకొని సత్తా చాటారు. సుదీర్ఘ రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన వారిని సైతం ఎదురొడ్డి నిలబడి రాజకీయాలను శాసిస్తున్నాడు. తను అనుకున్నదే తనువుగా ఎంతటి కార్యక్రమంలోనైనా విజయం సాధిస్తున్నాడు. కరోనా కష్టకాలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఎంతోమందికి నిత్యవసర వస్తువులు అందించిన దాతగా పేరుందారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా చెప్పుకోవచ్చు. వింజమూరు కాటేపల్లి రోడ్డు అధ్వానంగా ఉండడంతో దీనిని ఎలాగైనా బాగు చేయాలన్న ఆలోచన ఆయనలో తట్టింది. అనుకున్నదే తనువుగా శ్రీమంతుడుగా అవతారం ఎత్తి తమ సొంత నిధులతో రోడ్డును బాగు చేస్తున్నాడు. ఇది చూసిన మండల నాయకులు ఒకంత ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీర్ఘకాలికంగా ఎంతోమంది రాజకీయ నాయకులు రాజకీయాలు చేస్తున్న సొంత నిధులతో తట్ట మట్టి వేయని దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అటువంటిది సొంత నిధులతో ఇంతటి కార్యాన్ని చేస్తున్న వనిపెంట సుబ్బారెడ్డిని మండల ప్రజలు అభినందిస్తున్నారు. రానున్న కాలంలో రాజకీయాలలో ఉన్నత పదవులు అలంకరించాలని ఆశీర్వదిస్తున్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు - ఒకరిపై కేసు నమోదు

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో నాటు సారాయి తయారీ స్థావరాలపై సోమవారం ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో గ్రామ శివారుల్లోని కొండల్లో 400 నాటుసారా ఊటను ధ్వంసం చేశారు. 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొన్నారు. ఈ సంఘటనలో ఒక వ్యక్తి పరారైనట్లు, అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇందులో పోలీసులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను ఎంఈఓలు అకస్మికంగా తనిఖీ


**పెద్దకడబూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు గ్రామం లోని బీసీ హాస్టల్ ను మండల విద్యాధి కారులు సువర్ణల సునియం, రామమూర్తి సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థుల హాజరు, వంటగది, స్టాక్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని హాస్టల్ వార్డెన్ వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని సూచించారు.

## కౌతాళం నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ : అలెగ్జాండర్

**కౌతాళం, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) :**







కౌతాళం మండలం నూతన తాసిల్దార్ గా ఎన్నికల దృష్ట్యా అనంతపురం జిల్లా తాడిపత్రి డిప్యూటేషన్ తాసిల్దారు బదిలీపై కౌతాళం కు రావడం జరిగింది. మొదటిగా ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి తదనంతరం కౌతాళం తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. సెక్టార్ అధికారి యూనియన్ తాసిల్దారు అలెగ్జాండర్ కౌతాళం లో ఉన్నటువంటి 69 పోలింగ్ స్టేషన్లకు గాను 11 పోలింగ్ స్టేషన్లను సందర్శించడం జరిగింది తదనంతరం కార్యాలయంలోని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## నాకు అవకాశమిస్తే యువత భవిష్యత్తు మారుస్తా

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్



**కర్నూలు, ఫిబ్రవరి 5(శ్రీచక్ర):**

కర్నూలు యువత భవిష్యత్తును బాగుచేసేందుకు తాను కంకణం కట్టుకున్నానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలతో పాటు బిర్లా కాంపౌండ్‌లోని విజేత స్టడీ సెంటర్‌లో విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు ఉంటుందన్న విషయాలపై చర్చించారు. చంద్రబాబు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాల వల్ల ఇప్పుడు హైదరాబాద్ ముఖచిత్రం మారిపోయిందని టి.జి భరత్ చెప్పారు. రాష్ట్రంలో ఐ.టి కంపెనీలు లేనందు వల్ల చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉంటే ఆయన విజన్‌తో మన రాష్ట్రంలోనే ఐ.టి కంపెనీలు ఏర్పాటుచేసేలా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఐ.టి కంపెనీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మన రాష్ట్రంలో లేవన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక తగిన విధంగా ముందుకు వెళతామన్నారు. ఇక కర్నూల్లో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని యువతకు టి.జి భరత్ హామీ ఇచ్చారు. మూడు రాజధానులన్నది అంత ఈజీ కాదని.. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన 6 నెలల నుండి సంవత్సరంలోపు కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తానన్నారు. రాజధాని ఒకే ప్రాంతంలో ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ఓర్వకల్లులో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఎన్నో కంపెనీలు రావాల్సి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వంలో ఒక్కటి కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక పేదలపై పన్నుల భారం పడకుండా చంద్రబాబు నాయుడు చూసుకుంటారన్నారు. ఇక లీడర్ సరైన వ్యక్తి అయితే లంచాలు లేని పాలన ఉంటుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవ కోసమే వచ్చారన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే జిల్లా మొత్తం బాగుపడేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు అన్నిరకాల నైపుణ్యాలపై పట్టు సాధించాలని సూచించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. వెనుకబడిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని యువతకు టి.జి భరత్ వివరించారు. కర్నూలును నిజమైన స్మార్ట్ సిటీగా మారుస్తానని.. ప్రజలు అవకాశమిచ్చి చూడాలని కోరారు. తమ కంపెనీలో వేలాది మంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ప్రజలకు మినరల్ వాటర్ ఉచితంగా అందించి దేశంలోనే తాము గుర్తింపు పొందామన్నారు. స్వలాభం కోసం రాజకీయాల్లోకి వచ్చే వారు ఎప్పుడూ అభివృద్ధి గురించి ఆలోచించరన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో వంద శాతం ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత సోమిశెట్టి నవీన్, జనసేన ఇంచార్జి అర్షద్, పవన్, రబ్బాని, అనిత, శ్రీనివాస రెడ్డి, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, విజయ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ : రఘునాథ్ గుప్తా

**కౌతాళం, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



కౌతాళం మండల నూతన ఎంపీడీఓగా సోమవారం రఘునాథ్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఎంపీడీవోల అంతర్ జిల్లాల బదిలీల్లో భాగంగా కౌతాళం ఎంపీడీవో సుబ్బరాజు అనంతపురం జిల్లా బెల్లగుప్ప మండలం కు బదిలీ కాగా సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న రఘునాథ్ గుప్తా కౌతాళం ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో కౌతాళం మండల ప్రజలకు శక్తి వంచన లేకుండా తన సేవలు అందచేస్తానని తెలిపారు. నూతన ఎంపీడీవోకు ఉద్యోగులు తదితరులు కలిసి ఎంపీడీవో కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను నిలిపివేసిన పోలీస్ యంత్రాంగం

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**





వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధి లోని మాధవ్ నగర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టిన వాటర్ ప్లాంట్ పనులను వింజమూరు ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం నాడు నిలిపివేయాల్సిందిగా నిర్మాణ నిర్వాహకులకు తెలియ జేశారు. గతంలో మాధవ నగర్ లో నీడ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్సీ కాలనీ వాసులు వింజమూరులోని వైయస్సార్సీపి నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ని ఆర్థిక సహాయం కోరగా గ్రామస్తుల వినతి మేరకు సుబ్బారెడ్డి తన సొంత నిధులను గ్రామస్తులకు అందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవలసిందిగా తెలిపారు. దాంతో కాలనీవాసులు నిర్మాణ పనులు చేపట్టి చేస్తున్న క్రమంలో పోలీసులు నిర్మాణ పనులు ఆఫ్ చేయాలని సూచించడంతో పనులను నిర్వాహకులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కేవలం మేము ఎస్సీ ఎస్టీలమని ఉద్దేశంతో కొంతమంది రాజకీయ నాయకుల మాటలను అధికార పార్టీ నేత పరిగణలోకి తీసుకొని వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను పోలీసులతో నిలిపి వేయించారని ఇది బాధాకరమని వారు అన్నారు. దళిత గిరిజనులు శుద్ధ జలాన్ని తాగేందుకు అర్హులు కాదా అంటూ ప్రశ్నించారు. వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేస్తే దళిత సంఘం నేతలతో కలిసి త్వరలో ఉద్యమం చేపడతామని వారు తెలిపారు.

## ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) :**



వింజమూరు మండలం చాకలికొండ గ్రామమునకు చెందిన ఆళ్ల శ్రీనివాసులు కాలు విరిగి ఆర్థిక సమస్యతో బాధపడుతూ, వైద్య ఖర్చుల నిమిత్తం ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ను సహాయం కోరగా వెంటనే స్పందించిన ఆయన తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల మాల్యాద్రి, ఇర్ల మాలాద్రి, కాకర్ల హుస్సేన్ నాయుడు, సయ్యద్ చాంద్, రాయవరపు వెంకట రత్నం, కాకర్ల కొండయ్య, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.